**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**
**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి**
**సివిల్ అప్పీల్ సంఖ్య(లు)-1805-2018**

(యస్.యల్.పి. (సివిల్)నెం.4570 /2018 మరియు డైరీ నెం. 20319/2017 ద్వారా)

సరిక ప్రకాష్ రావు మరియు ఇతరులు ....... అప్పీలుదారులు

వర్సెస్

శ్రీమతి గుంపన వరలక్ష్మి మరియు ఇతరులు ......... ప్రతివాదులు

**ఉత్తర్వు**

ఆలస్యము క్షమించబడినది.

లీవు మంజూరు చేయడమైనది.

తేది. 16-09-2016న ఎ.ఎస్.నెం. 554/2016లోని ఎ.ఎస్.యం.పి. నెంబరు.1209/2016 జారీ చేసినతీర్పునకు అప్పీలుదారులు వ్యధ చెంది ప్రస్తుత అప్పీలును దాఖలు చేయనైనది. ఓ.యస్.నెం.181/2011ను ప్రతివాదులు / వాదులు ద్వారా దావా లోని ఆస్థికిహక్కుదారులుగాప్రకటించవలసినదిగా కోరుతూ దాఖలు చేయడమైనది. అదిఎకరాలు ఈ క్రింద అంశాలుగా ఉదహరించబడినవి.14-19 సెంట్లు (1) సర్వే నెం.18లోఎకరాలు 8-69 సెంట్లు, (2) సర్వే నెం.20/2 ఎకరాలు30.98 సెంట్లు ఏక మొత్తమై ఉన్న ప్లాటు నారెల్లవలస గ్రామము, పద్మనాభం మండలము, విశాఖపట్టణం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రతివాదులు / వాదులక్లెయిమ్ చేయునది ఏమనగా సదరు భూమిని శ్రీ పూసపాటి అప్పల నరసింహా రాజు ,గారి ద్వారాజి.పి.ఏ. పొందిన శ్రీ పూసపాటి వెంకట నరసింహా రాజు గారి ద్వారా క్రయము పొందబడినది. హక్కుదారునిగా

ప్రకటించడమే కాకుండా , శాశ్వత ఇంజక్షన్ కూడా ఇవ్వలసినదిగా అభ్యర్ధించినాడు. సదరు దావా రెండవ అదనపు జిల్లా జడ్జి , విశాఖ పట్నం నందు దాఖలు చేయబడినది. సదరు దావాతోపాటుగా ప్రతివాదులు/వాదులు మధ్యంతర ఇంజక్షన్ ఇవ్వలసినదిగా ఒక దరఖాస్తును ఆర్డర్ XXXIX రూల్స్ 1 మరియు 2, సెక్షన్ 151తో చదువబడిన సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 (సి.పి.సి) ప్రకారము దాఖలు చేసినారు. సదరు దరఖాస్తు ఐ.ఏ.నెం.774/2011గా నమోదు చేయబడినది. దిగువ కోర్టు తేది. 10-06-2011నాటి ఉత్తర్వుల ద్వారా మధ్యంతర ఇంజక్షన్ మంజూరు చేసినది. ప్రతివాదులు/ వాదులు ఇంకొక దావా నెం.123/2012ను కూడా దాఖలు చేసి , దాని యందు అప్పీలుదారులు/ ప్రతివాదులను, ప్రతివాదులు/ వాదులు ఆధీనములో ఉండి లబ్ధిపొందుతున్న షెడ్యూలు ఆస్థిలో అడ్డుతగల కాకుండా శ్వాశత ఇంజక్షను ఇవ్వవలసినదిగా అభ్యర్ధించినారు. సదరు దావాను సవాలు చేస్తూ,రిటన్ స్టేట్ మెంట్ ద్వారా , దావాలో పొందుపరచిన విషయములను త్రోసి పుచ్చినాడు. వాదాంశములు తయారు చేయబడిన పిదవ సదరు దావా విచారణకు వచ్చినది. ఇరువర్గాల వారు వారి తరుపు సాక్ష్యలను విచారించినారు. ఇరువైపు న్యాయవాదుల వాదనను విని , మరియు రికార్డులనుపరిశీలించిన అనంతరము ,దిగువ కోర్టు వారి ఉత్తర్వులు తేది.13-04-2016నప్రతివాదులు/వాదులు, వారి వాదనను నిరూపించుటలో విఫలమైనందునరెండుదావాలను కొట్టివేసినది.

ప్రతివాదులు/వాదులు వేసిన దావాను కొట్టివేయుచూ వెలువరించిన తీర్పు మరియు డిక్రీకి వ్యతిరేకముగా , వారు అప్పీలు ఏ.యస్.నెం. 554/2016 ,ను హైకోర్టు ఆఫ్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నందు దాఖలు చేసినారు .సదరు అప్పీలుతోపాటుగా ప్రతివాదులు/వాదులు మరొక అప్లికేషన్ అయిన ఏ.ఎస్.యం.పి.1209/2016ను ఆర్డర్ XXXIXరూలు 1 మరియు 2 సెక్షన్ 151తో చదువబడిన సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 ప్రకారము ఈ క్రింద పొందుపరచబడిన ఉపశమనమునకు దాఖలు చేసినారు.

" దావాలో పొందు పరచిన ఎకరాలు14.19 సెంట్ల భూమి, మామిడితోటతోసహా, మరియు పాక్షికముగాకట్టిన ప్రహరి గోడ మరియు గేటుతో సహా, సర్వే నెంబర్లు.17/4,18,20/1,20/2, నేరెళ్ళ వలస గ్రామము ,పద్మనాభం మండలము,విశాఖపట్టణం జిల్లాలో ఉన్న భూమిని ,ప్రతివాదులు మరియు వారి తరుపువారు జోక్యము చేసుకోకుండా ఉండే మధ్య కాలిక ఇంజక్షన్ మంజూరు చేయుటకు "

హైకోర్టు వారు సదరు అప్లికేషన్లు పరిశీలించి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినారు. ఆ ఉత్తర్వులకు ప్రాతిపదిక ఏమనగా తొలుత 10-06-2011లో దిగువ కోర్టు వారు ఇంజక్షన్ ఇచ్చి ఉండి, క్రింద కోర్టులోకేసు కొట్టి వేసే వరకు అమలులో ఉన్నందున , హైకోర్టులో కేసు పెండింగు ఉన్నంత వరకు సదరు వాటిని కొనసాగించుటకు న్యాయానుసారముగా మొగ్గు చూపినది . ప్రస్తుత అప్పీలు నందు ఇచ్చిన ఉత్తర్వులు సవాలు చేయబడినవి. మేము ఇరువైపు న్యాయవాదుల వాదనలు విన్నాము.సదరు ఆక్షేపించిన ఉత్తర్వులో కారణము చెప్పినది ఏమనగా , దిగువ కోర్టులో కేసు పెండింగు ఉన్నంత వరకు ప్రతివాదులు/వాదులకు అనుకూలముగా నిరోధాజ్ఞలు ఉన్నది అనే ఒకే ఒక కారణము అని చెప్పినది. మా ఉద్దేశములో ఇంజక్షన్ అప్పీలు స్థితిలో సదరు కారణముతో మంజూరు చేయుట సరి అయినది కాదు. దిగువ కోర్టు ఇంజక్షన్ మంజూరు చేసినపుడు ఆర్డర్ XXXIX రూల్ 1 , మరియు 2 సి.పి.సి క్రింద సమర్పించబడిన దరఖాస్తుతో దిగువకోర్టు ఇంజక్షన్ మంజూరు చేసినపుడు , అది అపుడు కేవలం ప్రాధమిక అభిప్రాయమునకు మాత్రమే రావడం జరిగినది, మరియు అది సానుకూల సమతుల్యతను బాగు చేయలేని నష్ట సూత్రములననుసరించి మంజూరు చేయబడినది. ఏమైనప్పటికి , దిగువ కోర్టు ముందు ఉంచినసాక్ష్యములనుపరిశీలించి ఇచ్చిననిర్ధిష్టఫలితముగా యున్నవి. కాబట్టి ప్రతివాదులు/వాదులు ( అప్పీలు నందు ఉన్న అప్పీలు దారులు) ఆర్డర్ XXXIX రూలు 1 మరియు 2 సి.పి.సి. క్రింద దాఖలు చేసిన అప్లికేషన్లను పరిగణలోనికితీసుకొనేటప్పుడు,అట్టి ఫలితములను పరిశీలించిన పిదప , ఇంజక్షన్ మంజూరు చేయుటకు ప్రాధమిక అభిప్రాయము వచ్చుట సరియైనది అవునా కాదా అనే విషయములో హైకోర్టు

వారు నిర్ణయము తీసుకోవలసినది. అట్టి ప్రక్రియ జరగనందున ,మేము సదరు సవాలు చేయబడిన ఉత్తర్వును కొట్టి వేయుచు ప్రస్తుత అప్పీలు అనుమతించు చున్నాము.

అదే సమయంలో,ఈ విషయమై,మళ్ళీ సదరు అప్లికేషన్ నెంబరు. ఎ.ఎస్.ఎమ్.పి.నెం.1209/2016ను క్రొత్తగా విచారణ కొరకు హైకోర్టుకుత్రిప్పి పంపడమైనది. అయితే హైకోర్టు ఇచ్చిన మధ్య ంతర ఉత్తర్వులు ఈ రోజు నుండి ఆరు వారముల వరకు అమలులో ఉండును. అట్టి సమయము నందు హైకోర్టు ఆ కేసును విచారించి ఇంజక్షన్ ఇవ్వవచ్చునా లేదా అనేది నిర్ధారించి, ఈ మధ్యకాలములో అట్టి దానిని కొనసాగించలా వద్ద అని నిర్ణయించ వచ్చును.

మేము స్పష్ట పర్చునది ఏమనగా ఈ కేసులోని యోగ్యతపై ఈ కోర్టు ఎటువంటి పరిశీలన చేయలేదు.

ఎ.కె. సిక్రి

.......న్యాయమూర్తి

అశోక్ భూషణ్

.......న్యాయమూర్తి

న్యూఢిల్లీ;
ఫిబ్రవరి 15, 2018

**గమనిక** : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం / . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు . చేసుకోవడానికి మాత్రమే పరిమితము అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది .